

నేడు జిల్లాలో మంత్రి అమరనాథ్ పర్యటన

ప్రజాశక్తి - కాకినాడ

సాగరమాల కార్యక్రమంలో భాగంగా కాకినాడ యాంకరేజి పోర్టు కార్గో ఎగుమతుల వార్షిక సామర్థ్యాన్ని 3 మిలియన్ టన్నుల స్థాయికి పెంచేందుకు 91 కోట్ల నిధులతో మంజూరు చేసిన పోర్టు అభివృద్ధి, మౌలిక సదుపాయాల విస్తరణ పనులకు రాష్ట్ర పరిశ్రమలు, ఐటి, హాండ్ లూమ్స్, టెక్స్ టైల్స్ శాఖ మంత్రి గుడివాడ అమరనాథ్ ఈనెల 25వ తేదీ ఉదయం 10 గంటలకు యాంకరేజి పోర్టులో శంకుస్థాపన చేస్తారు. ఇందులో భాగంగా యాంకరేజి పోర్టులో రెండు మెకానికల్ కార్గో హాడ్లింగ్ వార్ఫులు, న్యూ పోర్టు ఏరియాలో 5 అదనపు లోడింగ్ పాయింట్ నిర్మాణం, పోర్టు అనుబంధ, అంతర్గత రహదార్ల అభివృద్ధి, కమర్షియల్ కెనాల్ గ్రోయిన్లు, రివిట్ మెంట్ల రిపేర్లు, కమర్షియల్, అప్రోచ్ కెనాల్ ల డ్రెడ్జింగ్ పనులను చేపట్టనున్నారు. ఈ పనులను నిర్వహణకు మెస్సర్స్ విశ్వ సముద్ర హెూల్డింగ్స్ ప్రై.లి. హైదరాబాదు సంస్థతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. రానున్న 12 నెల కాలంలో ఈ పనులను పూర్తి చేయనున్నారు.



పట్టాభి పరిశ్రమ వద్ద " ఆట-పాట " నిర్వహిస్తున్న కళాకారులు

'పట్టాభి' ఎదుట కళాకారుల ఆట - పాట

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక వాలు తిమ్మాపురం రహదారిలోని ఆగ్రో ఫుడ్స్ పరిశ్రమలో తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కార్మికులు చేపట్టిన ఆందోళనకు మద్దతుగా గురువారం పరిశ్రమ వద్ద కళాకారులు ఆట - పాట నిర్వహించారు. ప్రజానాట్య మండలి జిల్లా కన్వీనర్ కేదారి నాగు, మండల కార్యదర్శి రొంగల వీర్రాజుల ఆధ్వర్యంలో కళాకారులు డప్పుల దరువులు, గీతాలాపనలు,నత్యాలతో కార్మికులకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా రొంగల వీర్రాజు మాట్లాడుతూ యాజమాన్యం కార్మికులకు న్యాయం చేయక పోతే ప్రజా నాట్యమండలి తరపున వాడ వాడలా కార్మికులకు మద్దతుగా గీతాలాపన చేస్తామన్నారు. కార్మికులు జరిపే పోరాటానికి తోడ్పాటునంది స్తామన్నారు. పట్టాభి ఆగ్రో ఫుడ్స్ కార్మికులు పెదబాబు, రమేష్ లు మాట్లా డుతూ తమ పోరాటానికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తున్న వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షులు గడిగట్ల సత్తిబాబు, డి క్రాంతి కుమార్, కార్మికులు కందా శివ, పెంకే శ్రీను, దుర్గాప్రసాద్, జాన్, యోహాన్, విష్ణు, బాలరాజు, ప్రజానాట్య మండల కళాకారులు దారపు రెడ్డి కృష్ణ, మహాపాతిన రాంబాబు, నెక్కల నరసింహ మూర్తి, కూనిరెడ్డి అప్పన్న పాల్గొన్నారు.



క్వారీ తవ్వకాలను పరిశీలిస్తున్న అధికారులు

అక్రమ క్వారీలపై అధికారుల చర్యలు

- అనధికార క్వారీ తవ్వకాలు గుర్తింపు
- ప్రజాశక్తి వార్తపై అధికారుల స్పందన

ప్రజాశక్తి- రౌతులపూడి

మండలంలోని నల్ల రాతి క్వారీ తవ్వకాలు జరుగుతున్న ప్రాంతాలలో మైన్స్ డిడి నర్సింగారెడ్డి. ఏడి విష్ణువర్ధన్. ఏజీ శ్రీనివాస్, విజిలెన్స్ అధికారులు గురువారం పర్యటించారు ముందుగా రౌతులపూడి శివారు గుమ్మరేఖల రహదారి వద్ద నల్ల రాతిని తరలిస్తున్న వాహనాలను పరిశీలించి రికార్డులు సక్రమంగా లేని మూడు వాహనాలపై కేసులో నమోదు చేసి రూ.50వేల పెనాల్టీ విధించారు. నల్ల రాతి క్వారీల తవ్వకాలు చేపడుతున ప్రాంతాలైన తిరుపతమ్మపేట, ములగపూడి, ఎస్.పైడిపాల తదితర ప్రాంతాలలో అధికారులు పర్యటించారు. ములగపూడి గ్రామ రెవెన్యూ సర్వేనెంబర్ ఒకటిలో అనుమతులు లేకుండా అక్రమంగా తవ్వకాలు చేపడుతున్న క్వారీని గుర్తించి చేసినట్లు మైన్స్ డిడి నర్సింగారెడ్డి విలేకరులకు తెలిపారు. ఆ క్వారీ నుంచి ఏయే స్టోన్ క్రషర్లకు మెటీరియల్ తరలిస్తున్నారని అంశంపై క్షుణంగా పరిశీలించి తదుపరి చర్యలు చేపడుతున్నట్లు వెల్లడించారు అనధికారంగా క్వారీ తవ్వకాలు చేపడితే చర్యలు తప్పవని హెచ్చరించారు విజిలెన్స్ అధికా రులు రౌతులపూడి మండలంలో పర్యటిస్తారని ముందే సమాచారం తెలుసు కున్న నల్ల రాతి క్వారీ తవ్వకాలు చేపడుతున్న యజమానులు స్టోన్ కసర్ల యాజమాన్యం జాగ్రత్త పడినట్లు విశ్వాసనీయ వర్గాల సమాచారం.

23వ డివిజన్‌లో గడప గడపకూ..

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి గురువారం 23వ డివిజన్‌లో గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. డివిజన్ పరిధిలోని రెల్లిపేట, పాస్టర్ కాలనీలో ఇంటింటికి వెళ్ళి ప్రజా సమస్యలు తెలుసుకుంటూ నవరత్న పథకాలు ద్వారా ప్రజలకు అందించిన లబ్ధిని వివరించారు. ప్రజలు ఆయన దష్టికి తీసుకొచ్చిన సమస్యలను అక్కడే ఉన్న అధికారుల ద్వారా పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. కౌడ ఛైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తికుమార్, మాజీ మేయర్ సుంకర శివప్రసన్నసాగర్, కమిషనర్ కె.రమేష్, మాజీ కార్పొరేటర్లు ఆయన వెంట ఉన్నారు. **పెద్దాపురం** మండలం రాయ భూపాలపట్నం గ్రామంలో గురువారం గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గవరసాన సూరిబాబు,ఎంపీపీ పెంకే సత్యవతి,పిఎసిఎస్ అధ్యక్షులు నల్లల నాగేంద్రబాబు,గ్రామ సర్పంచ్ చీకట్ల లక్ష్మి,పరిమి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

'ఉపాధి' మేట్లపై అదనపు పని భారం

- కొత్త నిబంధనలపై అవగాహన కల్పించని అధికారులు
- సొంత సెల్ ఫోన్లతోనే పనులు నిర్వహణ
- నెట్ రీఛార్జిల ఖర్చు మేట్లపైనే...



పనుల్లో నిమగ్నమైన ఉపాధి కూలీలు (ఫైల్)

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కేంద్ర ప్రభుత్వం కొత్త నిబంధనలను తీసుకురావడంతో మేట్లపై అదనపు భారం పడుతోంది. నూతన సాఫ్ట్ వేర్ విధానం వాడకంపై పూర్తిస్థాయిలో అవగాహన కల్పించక పోవడంతో కూలీలకు అరకొర ఉపాధి పనులే దక్కుతున్న పరిస్థితులు నెలకొన్నాయి. కాకినాడ జిల్లాలో సుమారు 4.75 లక్షల జాబ్ కార్డులుండగా 1,48, 586 కుటుంబాలకు చెందిన సుమారు 2.15 లక్షల మంది కూలీలు పని చేస్తున్నారు. ప్రస్తుతం ఈ జిల్లాలో ఖరీఫ్ కోతలు జరుగుతున్నాయి. దాంతో గత నెల నుంచి రోజుకి సరాసరి సుమారు 10 వేల మంది మాత్రమే పనులు చేస్తున్నారు. ఇవీ కూడా 90 శాతం హౌసింగ్ మస్తర్లు వేస్తున్నారు. ఉపాధి నిధుల వినియోగించడంలో రాష్ట్ర ప్రభుత్వం ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తుందన్న కారణంతో కేంద్ర ప్రభుత్వం కొత్త నిబంధనలను తీసుకొచ్చి అమలు చేస్తున్నది. టాటా కన్సల్టెన్సీ సర్వీసు సాఫ్ట్‌వేర్ స్థానంలో నేషనల్ ఇన్ఫర్మేటిక్ సెంటర్ సాఫ్ట్‌వేర్ ను అమలే కాకుండా కొన్ని నిబంధనలు కూడా తీసుకొచ్చారు. దీని ప్రకారమే ప్రస్తుతం జిల్లాలో పనులు నిర్వహిస్తున్నారు. గతంలో 10 నుంచి 20 మంది సభ్యులు ఒక్కో గ్రూపులో ఉండేవారు. వారికి ఒక మేట్ ఉండగా, గ్రూపు సభ్యులతో కలిసి పనులు చేసేవారు. మార్చిన నిబంధనల ప్రకారం పాత గ్రూపులను రద్దు చేసి కొత్తవి ఏర్పాటు చేసారు. ఈ గ్రూపులకు మహిళలను మాత్రమే మేట్లుగా నియమించారు. ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన నిబంధనలపై తూతూ మంత్రంగా మాత్రమే అవగాహన కల్పించి వదిలేసారు.

సెల్ ఫోన్లు ఇవ్వని ప్రభుత్వం

మారిన నిబంధనలు ప్రకారం 1 నుంచి 50 కుటుంబాలకు ఒక మేట్ ను నియమించారు. గ్రూపు సభ్యులతో కలిసి మేట్‌లు ఎటువంటి పనులు చేయకుండా గ్రూపు సభ్యుల హాజరు తదితర అంశాలను పర్యవేక్షిస్తూ మొబైల్ ద్వారా మస్తర్లు వేయాల్సి ఉంటుంది. వీరికి వేతనాన్ని మాత్రమే ఇస్తున్నారు. సొంత ఫోన్ల ద్వారానే మస్తర్లు వేస్తున్నారు. అదే కాకుండా నెట్ బ్యాలెన్స్ కూడా వీరీ రీఛార్జి చేసుకోవాల్సి వస్తుంది. దాంతో మేట్లపై అదనపు భారం తప్పడం లేదు. గతంలో 20 మందికి పని చెబితే సరిపోయేది. పని చేయించడం ద్వారా ఒక్కో కూలీకు రూ.3 కమిషన్ ఇచ్చేవారు. అలాగే టెంట్ వేసినందుకు రూ.10, ప్రథమ చికిత్స కిట్ ఏర్పాటు చేస్తే రూ.3 ఇచ్చేవారు.ఇప్పుడు అవేమీ లేకుండా తొలగించారు. 50 కుటుంబాలు అంటే 150 మంది పైబడ్డ జనాభాకు పని చూపించి, చేయించి ప్రభుత్వానికి స్మార్ట్‌ఫోన్ ద్వారా పంపడం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితుల్లో మేట్లు తీవ్ర గందర గోళానికి గురవుతున్నారు. ప్రాథమికంగా మస్టర్ సీట్లలో ఎటువంటి తప్పులు జరగకుండా చూడాల్సిన బాధ్యతతో పాటు, పనిప్రదేశాల్లో కూలీలకు అవసర మైన సౌకర్యాల కల్పించాలి. వారికి తాగునీరు, నీడ వంటి అవసరాలతో పాటు ప్రాథమిక చికిత్సనూ అందించేందుకు అవగాహన కలిగి ఉండాల్సి వస్తుంది. వేతన దారులకు గరిష్ఠ వేతనం లభించేందుకు మేట్లకు కొలతలపై స్పష్టమైన అవగాహన ఉండాలి.ఇలా అదనపు పని ఒత్తిళ్లు ఉన్నా వీరికి కేవలం ఒక రోజు వేతనం మాత్రమే ఇచ్చి ప్రభుత్వం చేతులు దులుపుకొంటోంది.

మేట్లపై అదనపు భారం తగ్గించాలి



కొత్త సాఫ్ట్ వేర్ మారినా మెట్లకు సరైన అవగాహన లేదు. అధికారులు పూర్తి స్థాయిలో శిక్షణ ఇవ్వలేక పోయారు. దీంతో వారు గందరగోళంగా ఉన్నారు. వారి సొంత ఫోన్ల ద్వారా మాస్టర్లు వేయాల్సి వస్తుంది. అదనపు పని భారం తగ్గించి, ప్రభుత్వం సెల్ ఫోన్లను పంపిణీ చేసి ఇంటర్నెట్ సౌకర్యం కల్పించాలి.

టేకుమూడి ఈశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు



నిరసన తెలుపుతున్న యనమల కృష్ణుడు అరెస్ట్ చేసి స్టేషన్ తరలిస్తున్న పోలీసులు

అసలు నిందితులను అరెస్టు చేయాలి

- తునిలో టిడిపి నాయకులు ఆందోళన

ప్రజాశక్తి -కోటనందూరు

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పొలనాటి శేషగిరి హత్యాయత్నం కేసులో అసలు నిందితులను పోలీసులు అరెస్టు చెయ్యాలని డిమాండ్ చేస్తూ గురువారం తుని నియోజకవర్గ టిడిపి పార్టీ ఇన్చార్జి యనమల కృష్ణుడు ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. తుని, తొండంగి కోటనందూరు మండలాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు. నిరసన తెలియజేస్తున్న టిడిపి నాయకులకు పిఠాపురం మాజీ ఎంఎల్ఎ వర్మ సంఘీభావం తెలిపారు. నిరసన తెలుపుతున్న టిడిపి నాయకులను తుని పట్టణ సిఐ ఎం .నాగ దుర్గారావు, రూరల్ సీఐ సన్యాసిరావు యనమల కష్ణుడితో పాటు మరికొందరిపై కేసులు నమోదు చేశామని పోలీసులు తెలిపారు.

హమాలీ, రవాణా ఖర్చులు ప్రభుత్వానివే...

- ధాన్యం తరలింపుపై ఇలక్కియ

ప్రజాశక్తి-కరప

రైతులు ధాన్యాన్ని రైస్ మిల్లులకు తీసుకు వెళ్లినందుకు హమాలీ రవాణా చార్జీలను ప్రభుత్వమే చెల్లిస్తున్నట్లు కాకినాడ ఇన్చార్జ్ కలెక్టర్ ఎస్ ఇలక్కియ తెలిపారు. గురువారం కరప మండలంలో పర్యటించారు. మండలంలో రైతు భరోసా కేంద్రాల (ఆర్‌బీకే)ల ద్వారా జరుగుతున్న ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ వివరాలను అధికారుల నుంచి అడిగి తెలుసుకున్నారు. పెనుగుదురులోని రామలింగేశ్వర రైస్ మిల్లును సందర్శించారు. మిల్లులోని వివిధ రికార్డులను పరిశీలించారు. అదే విధంగా పెనుగుదురు గ్రామంలోని కళ్లాల్లో రైతులు ఆరబెట్టిన ధాన్యాన్ని పరిశీలించారు. రైతులతో మాట్లాడి.. ఆర్‌బీకేల ద్వారా మద్దతు ధరకు ధాన్యాన్ని సేకరణ విధానాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. దళారులు, మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ధాన్యాన్ని విక్రయించుకోవచ్చన్నారు. రైతుల ఖాతాలకే నేరుగా సొమ్ము జమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పి.శ్రీనివాసరావు, ఆర్ఐపి మాచరావు,విఆర్వో రామకష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలుపై సమీక్ష

ప్రజాశక్తి - పెదపూడి

మండలంలో ధాన్యం కొనుగోళ్లపై కాకినాడ ఆర్‌డిఒ రమణ రెవిన్యూ కార్యాలయంలో సమీక్ష నిర్వహించి ధాన్యం కొనుగోళ్ళను వేగవంతం చేయాలని ఆదేశించారు. పెదపూడి మండలంలో ఐదువేల క్వింటాళ్ల ధాన్యం కొనుగోలు చేసినట్లు తహశీల్దార్ సుభాష్ ఆర్‌డిఒకి వివరించారు. కార్యక్రమంలో ఎంపీడీవో విజయభాస్కర్, డిప్యూటీ తహశీల్దార్ రామ్ కుమార్, వ్యవసాయ శాఖ అధికారులు పాల్గొన్నారు.



గీతం పాఠశాలలో ప్రాజెక్టును ప్రయోగాత్మకంగా వివరిస్తున్న విద్యార్థిని

జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ ప్రారంభం

21మండలల నుంచి 267 ప్రాజెక్టులు ప్రదర్శన

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ఎపి రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి, పాఠశాల విద్యాశాఖ ఆధ్వర్యంలో స్థానిక గీతం ఆంగ్ల మధ్యమ ఉన్నత పాఠశాల నందు రెండు రోజుల పాటు నిర్వహించు జిల్లా స్థాయి 30వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్‌ను గురువారం ప్రారంభమయింది. కార్యకమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పి రవీంద్రనాథ్ బాబు పాల్గొని మాట్లాడారు. ఈ సంవత్సరం ఆరోగ్యం, సంక్షేమం కోసం పర్యావరణ వ్యవస్థ ప్రధానాంశంగా ప్రాజెక్టులను రూపొందించారు. సందర్భంగా జిల్లా ఎస్పి రవీంద్రనాథ్ బాబు మాట్లడుతు పాఠశాల స్థాయి నుంచి తార్కిక ఆలోచనను ప్రోత్సహించడం ద్వారా భావి శాస్త్రవేత్తలను తయారు చేయవచ్చున్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జిల్లా విద్యా శాఖాధికారిణి దాట్ల సుభద్ర మాట్లడుతు విద్యార్థులకు సైన్స్ పట్ల ఆసక్తిని పెంచడనికి పాఠశాల స్థాయి నుంచి సైన్స్ ప్రదర్శనలలో గత రెండు నెలల నుంచి బాలల సైన్స్ కాంగ్రెస్ పై అవగాహన కల్పించడం వలన ఎక్కువ ప్రాజెక్టులు వచ్చాయని అన్నారు. గీతం ఆంగ్లమధ్యమ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ ఎమ్. సుజ్జన్, జిల్లా సైన్స్ అధికారి ఎమ్. శ్రీనివాస వినీల్, అభ్యుదయ ఫౌండేషన్ ఛైర్మన్ బాదం మాధవరావు, రోటరీ బ్లండ్ బ్యాంక్ చైర్మన్ డాక్టర్ టి.వి బాలకష్ణ, పాఠశాల ప్రిన్సిపాల్ సురభి శారద తదితరులు పాల్గొన్నారు. విద్యార్థుల ప్రదర్శించిన ప్రాజెక్టులను శాస్త్రవేత్తలు, అధ్యాపకులు క్షుణ్ణంగా పరిశీలించి విద్యార్థులను ప్రోత్సహించారు. అనంతరం మొక్కలు పెంచండి-పర్యావరణన్ని పరిరక్షించండి గోడపత్రికను అతిథులు ఆవిష్కరించారు. బాలల సైన్స్ కాంగ్రెస్ అకాడమిక్ కొఆర్డనేటర్ కె.వెంకట్రావు, పి.వి.బహ్మానందం, రిసోర్స్ పర్సన్స్ కె.వి.కె మహేశ్వరరావు, బి.సత్య ప్రసాద్, పి.కుమారస్వామి, న్యాయ నిర్ణేతలు డాక్టర్ ఎన్.శ్రీనివాస్, ప్రొఫెసర్ ఎస్.వి.జి.వి.ఎ ప్రసాద్, డాక్టర్ ప్రతాప్, డాక్టర్ ఎస్ ప్రియదర్శిని, డాక్టర్ ఎ.శ్రీనివాసరావు, డాక్టర్ టి.విజయ్, డాక్టర్ వి.ఎస్ జయ కాంతన్, ఆర్. వెంకటరమణ, దత్తాత్రేయ, జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ జిల్లా సమన్వయ కర్త కేసరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.**పెదపూడి** మండలంలో పెద్దాడ జడ్‌పి ఉన్నత పాఠశాలలో గురువారం ఏర్పాటు చేసిన వైజ్ఞానిక ప్రదర్శనను బాల బాలికలు బారులు తీరి ఆసక్తిగా సైన్సు పరికాలను పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులు 30 సైన్స్ వర్కింగ్ మోడల్స్ ను ప్రదర్శించారని ఎంఇఒ వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే శాస్త్రీయ విజ్ఞానంపై అవగాహన పెంపొందించు కోవాలన్నారు.



పెదపూడిలో తమ ప్రాజెక్టులతో విద్యార్థులు

108 సిబ్బంది ఉద్యమానికి సిద్ధం కావాలి

ప్రజాశక్తి - కాకినాడ

నెలనెలా వేతనాలు అందక 108 సిబ్బంది ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని, నిర్వహణ సంస్థ అయిన అరబిందో ఫార్మా ఉద్యోగుల సమస్యలను పట్టించు కోవడంలేదని, సమస్యలపై ఉద్యమానికి 108 సిబ్బంది సిద్ధపడాలని పిలుపునిస్తూ సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్సులు దువ్వ శేషబాబ్జి, చెక్కల రాజ్ కుమార్ పత్రికా ప్రకటన విడుదలచేశారు. నవంబర్ ఒకటో తారీఖున అందాల్సినటువంటి అక్టోబర్ నెల వేతనం నవంబర్ 25వ తారీకు కావస్తున్నాగాని 108 సిబ్బందికి చెల్లించకుండా 108 నిర్వహణ సంస్థ అరవిందో ఫార్మా ఉద్యోగులను ఆర్థిక ఇబ్బందులు గురి చేస్తోందని విమర్శించారు. అసలే జిల్లాలో ఉన్న 108 అంబులెన్స్ లకు సరిపడా సిబ్బంది లేక అనేక మండలాల్లో 108 వాహనాలు నిలిచిపోతుంటే, తుని మండలం, ఏవీ నగరంవద్ద నిర్మించే అరబిందో ఫార్మసీ వద్ద ఏర్పాటుచేసిన ప్రేవేటు అంబు లెన్సుపై 108 సిబ్బందిని అనధికారంగా వినియోగిస్తూ 108 సిబ్బందిపై అరబిందో యాజమాన్యం మరింత పనిభారాన్ని మోపుతుందన్నారు. చట్ట పరమైన వారాంతపు సెలవులు, పబ్లిక్ హాలిడేలు ఇవ్వకుండా అదనపు శ్రమ చేయించుకుంటూ 108 సిబ్బందిని బానిసలుగా ఉపయోగించుకుంటుందని, తక్షణమే బకాయి పడిన అక్టోబర్ వేతనం చెల్లించాలని, ప్రభుత్వ నిబంధనల మేరకు 108 నిర్వహణకు సరిపడా సిబ్బందిని నియమించి 108 వాహనాల న్నిటిని ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, అరబిందో ప్రేవేటు వాహనాలపైకి 108 సిబ్బందిని వాడుకోవడాన్ని ఆపాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో శాంతియుత ఆందోళనలకు సిద్ధపడాలని 108 సిబ్బందికి పిలుపునిచ్చారు.

సత్యదేవునికి హుండీల ఆదాయం రూ.1.79 కోట్లు

ప్రజాశక్తి, అన్నవరం

అన్నవరం సత్యదేవునికి కార్తీకమాసం ఆఖరు పక్షం రోజులు అనగా 15 రోజులకు రూ.1,79,82,234 ఆదాయం లభించింది. గురువారం కొండపైన దేవస్థానం ఇఒ ఎన్.వి. ఎస్.ఎన్. మూర్తి, ఛైర్మన్ ఐ.వి.రోహిత్ సమక్షంలో అధికారులు 15 రోజులు ఆదాయాన్ని లెక్కించారు. ఈ లెక్కింపులో నగదుతో పాటు 22 గ్రాముల బంగారం, 282 గ్రాముల వెండి ఇంకా వివిధ దేశాలకు చెందిన కరెన్సీ లభించింది. ఈ లెక్కింపు తో కార్తీక మాసం నెల మొత్తము హుండీల ఆదాయం 3.10 కోట్లు లభించినట్లు పి.ఆర్.ఓ కొండలరావు తెలిపారు. కార్యక్రమంలో ఏ.సి రమేష్ బాబు,ఏ.ఈ.ఓ లు, ఇంజనీరింగ్ అధికారులు, పురోహితులు, శ్రీహరి సేవకులు పాల్గొన్నారు.

భీమేశ్వరుని ఆదాయం రూ. 48.85 లక్షలు

ప్రజాశక్తి - సామర్లకోట

పంచారామ క్షేత్రం కుమార రామ భీమేశ్వరాలయంలో కార్తీకమాసం సందర్భంగా రూ.48,85,125 ఆదాయం వచ్చినట్టు ఆలయ కార్య నిర్వహణ అధికారి డి నాగమల్లేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు కార్తీక మాస ఆదాయ వివరాలను గురువారం ఆయన వెల్లడించారు. అక్టోబర్ 26వ తేదీ నుంచి నవంబర్ 23వ తేదీ వరకు జరిగిన కార్తీకమాస పూజలకు గాను పూజా రుసు ములుగా రూ. 47,64,125, లక్షపత్రి పూజల ద్వారా రూ. 87,500, షాపులు అద్దె రూపంలో రూ. 33,500 వెరసి రూ. 48,85,125 ఆదాయం వచ్చినట్టు చెప్పారు. గత ఏడాది కార్తీక మాసం ఆధారంగా రూ. 32,28,565 ఆదాయం రాగా ఈ ఏడాది రూ. 16,56,560 అధికంగా ఆదాయం వచ్చినట్టు చెప్పారు. ఇవిగాక అన్నదానానికి సంబంధించి రూ. 23,22,915 ఆదాయం రాగా గతేడాది కన్నా ఈ ఏడాది ఆదాయం రూ. 7,43,418 అధికంగా వచ్చినట్టు ఆలయ కార్యనిర్వహణాధికారి డి.నాగ మల్లేశ్వరరావు తెలిపారు.

వైఎస్ఆర్ విగ్రహం ధ్వంసం

పాలాభిషేకం చేసిన ఎంఎల్ఎ దొరబాబు




వైఎస్ విగ్రహానికి పూలమాలలతో నివాళులర్పిస్తున్న ఎంఎల్ఎ దొరబాబు

ప్రజాశక్తి -యు.కొత్తపల్లి

కొత్తపల్లి మండలం పాత ఇసుకపల్లి, ఉప్పరగూడెం గ్రామంలో బుధవారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు వైస్సార్ విగ్రహన్ని ధ్వంసం ధ్వంసం చేశారు విషయం తెలుసుకున్న వైసిపి నాయకులు, నాగులపల్లి సర్పంచ్ వడిశెట్టిగోరీ రాజేశ్వరి నారాయణరెడ్డి సంఘ టన స్థలానికి చేరుకుని స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వడంతో పిఠాపురం సీఐ, పోలీసులుడాగ్ స్క్వాడ్ హయంతో నిందితులను గాలించడంతో విగ్రహన్ని ధ్వంసం చేసిన సన్న బోయిన పెద్ద నూకరాజుగా గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు, మిగతా నిందితుల కోసం పోలీసులు గాలిస్తున్నట్లు తెలిపారు. అనంతరం విగ్రహానికి గ్రామస్తులు మరమ్మతులు చేపట్టారు. విషయం తెలుసుకున్న ఎంఎల్ఎ పెండం దొరబాబు ఉప్పరగూడెం చేరుకొని రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి నాయకులతో పాలాభిషేకం చేసి పూలమాలలతో నివాళులర్పించారు.

కార్టూ'నిజం'



1 నుంచి 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి'

- వనరులు దోచుకుంటున్న ద్వారంపూడి
- మాజీ ఎంఎల్ఎ వనమాడి ఆరోపణ

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

వైసిపి ప్రభుత్వం పెంచిన ధరలకు నిరసనగా తెలుగు దేశం పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా బాదుడే బాదుడే కార్యక్రమం నిర్వహించిందని, నేడు వైసీపీ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి మరింత లోతుగా తీసుకువెళ్లడానికి 'ఇదేం కర్మ మన రాష్ట్రానికి' అనే నినాదంతో డిసెంబర్ 1 వ తేదీ నుండి 45 రోజులు ప్రజల్లోకి వెళ్లనున్నట్టు మాజీ ఎంఎల్ఎ వనమాడి కొండబాబు తెలిపారు. రాష్ట్ర వనరులను దోచేస్తున్న జగన్మోహన్ రెడ్డిని, జగన్ అండతో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వనరులను దోచుకుతింటున్న ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డికి బాయ్ బాయ్ చెప్పి ఇంటికి పంపడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారని, కాకినాడ సిటీ మాజీ ఎంఎల్ఎ వనమాడి కొండబాబు జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కాకినాడ సిటీ నియోజకవర్గ విస్తృ స్థాయి సమావేశంలో విమర్శించారు. గడపగడపకి వైసీపీ ప్రభుత్వం కార్యక్రమంలో చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ బాబు పోవాలి - జగన్ రావాలని ఆనే నినాదంతో గత ఎలక్షన్లలో ప్రజల్లోకి వెళ్లి అధికారం చేపట్టారన్నారు. నేడు బైబై బాబు అనే నినాదంతో ప్రజల్లోకి వెళ్లి మరల అధికారం చేపడతామని ప్రగల్బాలు పలుకుతున్నాడని, గొడ్డలి వేటితో బాబాయికి బాయ్‌బాయ్ చెప్పినట్లుగా, జగనన్న వదలిన బాణం వైయస్ షర్మిలకు బాయ్‌బాయ్ చెప్పినట్లుగా, గౌరవ అధ్యక్షురాలు పదవి నుండి తొలగించిన వైయస్ విజయమ్మకు బాయ్ బాయ్ చెప్పినట్లుగా, చంద్రబాబుకు కూడా బాయ్ బాయ్ చేప్పేదామని జగన్‌రెడ్డి, ద్వారంపూడి రెడ్డి కలలుగంటున్నారన్నారు. కానీ ప్రజలు ఇదే ఖర్మరా మన రాష్ట్రానికి అని బాధపడుతున్నారన్నారు. కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, శిక్షణ పరిశీలకులు లక్ష్మీనారాయణ, తుమ్మల రమేష్, గదులు సాయి బాబా, ఎం.ఏ తాజుద్దీన్, నసింహదేవర విశ్వనాథం, కలగా శివరాణి, వమ్మి బాలాజీ, మల్లిపూడి నాగ దీపిక, బంగారు సూర్యావతి, దండుప్రోలు నాగ బాబు, బచ్చు శేఖర్, అమన్ జైన్, గుజ్జు లక్ష్మణరావు, ఏ.వీ.డీ మెంటారావు, కొల్లాపత్తులు అప్పారావు, సికోటి అప్పలకొండ, షేక్ రహీం బాబు, అంబటి చిన్న, ఎంఏ సయ్యద్, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కాకినాడ మాజీ ఎంఎల్ఎ కొండబాబు

జగన్ హయాంలోనే మత్స్యకారుల సంక్షేమం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారాన్ని చేపట్టిన తరువాతే మత్స్యకారులకు అన్ని విధాలా న్యాయం జరిగిందని కాకినాడ సిటీ ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖరరెడ్డి అన్నారు. గురువారం ఆయన జగన్నాథపురంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ మత్స్యకార దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆ వర్గానికి జగన్ ప్రభుత్వం ఏమీ చేయలేదంటూ టీడీపీ మాజీ ఎంఎల్ఎ కొండబాబు చేసిన ఆరోపణలను ఆయన ఖండించారు. అబద్దాలతో నిండిన పోస్టర్లు, ఫ్లెక్సీలతో దుష్ప్రచారం చేయడం వనమాడికి పరిపాటిగా మారిందన్నారు. ఎన్నికలకు ముందు ఇక్కడ పర్యటించిన సందర్భంలో మత్స్యకారుల డీజిల్ సబ్సిడీని రూ.6 నుంచి రూ.9లకు పెంచేందుకు జగన్ హామీ ఇచ్చి అధికారంలోకి రాగానే అమలులోకి తెచ్చారన్నారు. మెకనైజ్డ్ బోట్లుకు నెలకు 3వేల లీటర్ల డీజిల్, మోటరైజ్డ్ బోట్లుకు 300 లీటర్లు చొప్పున రూ.9లు సబ్సిడీని ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అమలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. వేట నిషేద సమయంలో మత్స్యకారులకు టీడీపీ రూ.4వేలు ఇచ్చేదని, అది కూడా ఎప్పుడు వస్తుందో కూడా తెలియని దుస్థితి ఉండేదన్నారు. జగన్ సీఎం అయ్యాక ఆ సోమ్మును రూ.10వేలకు పెంచి వేట నిషేధ ఆరంభంలోనే ఇస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. జిల్లాలో వేటనిషేద పరిహారాన్ని 21,400 మంది అందుకుంటున్నారన్నారు. జీఎస్‌పీసీ కార్యకలాపాలవల్ల ఇబ్బందులు పడుతున్న కార్మికులను టీడీపీ నిర్లక్ష్యం చేస్తే తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే రూ.90 కోట్లు పరిహారాన్ని మత్స్యకారులకు ఇప్పించిన విషయం కొండబాబుకు తెలియదా అంటూ నిలదీశారు. కాకినాడలో బోటు ప్రమాదం జరిగి కాలిపోతే తాను సీఎం దృష్టికి తీసుకువెళ్ళి రూ.10లక్షలు పరిహారాన్ని ఇప్పించానన్నారు. ప్రధానమంత్రి మత్స్యసంపద యోజ కింద వివిధ సబ్సిడీ యూనిట్ల కోసం లబ్ధిదారులను ఇప్పటికే ఎంపిక చేశామని, త్వరలోనే పంపిణీ చేస్తామన్నారు. అలాగే పెద్ద ఎత్తున మత్స్యకార భరోసాను కూడా పంపిణీ చేశామన్నారు. పథకాలకు నిర్ణీత తేదీలు నిర్ణయించి మరీ సీఎం అమలు చేస్తున్నారన్నారు. సమావేశంలో కౌడ ఛైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళా దీప్తి, మాజీ మేయర్ సుంకర శివప్రసన్నసాగర్, మాజీ డిప్యూటీ మేయర్లు, మీసాల ఉదయ్‌కుమార్, పసుపులేటి వెంకటలక్ష్మి, మాజీ కార్పొరేటర్లు పాల్గొన్నారు.



కాకినాడ జిజిహెచ్ లో చికిత్స పొందుతున్న చంటి పిల్లాడిని పరామర్శిస్తున్న గౌతమ్ రాజు

చిన్నారిని కాపాడుకుందాం..

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

చంటి పిల్లాడిని కాపాడుకుందాం అని ప్రతి ఒక్కరు వాళ్లకు తోచినంత సహాయం చేయడండని సినీనటుడు గౌతమ్ రాజు పిలుపునిచ్చారు. పెదపూడి గ్రామానికి చెందిన ఒక చంటి పిల్లాడు విద్యుత్ షాక్ గురై రెండు కాళ్లు పోగొట్టుకునే వరకు వచ్చిందని ఆ చంటి పిల్ల వాడిని కాపాడుకుందాం ప్రతి ఒక్కరూ చేయూతగా నిలబడదాం అని పెదపూడి ఎస్ఐ పి.వాసు వీడియో సోషల్ మీడియా వాట్సాప్ గ్రూపుల్లో ప్రచారం ఉధృతం చేశారు. గురువారం ఆ వీడియోను పిఠాపురంలో ఆదిమూలం గంగాధర్ రావు సినీ హాస్యనటులు గౌతమ్ రాజు దృష్టికి తీసుకు వెళ్లారు. ఆయన స్పందించి కాకినాడ జిజిహెచ్ హాస్పిటల్లో చికిత్స పొందు తున్న బాలుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేశారు. అనంతరం హాస్పిటల్ డాక్టర్లతోను సూపరింటెండెంట్ తోను మాట్లాడి ఆ చంటి బాబుకు కావలసిన మెరుగైన వైద్యం ఏర్పాటు చేయాలని ఆయన వాళ్లను కోరారు. ఈ సందర్భంగా సినీ హాస్యనటులు గౌతమ్ రాజ్ మాట్లాడుతూ ఈ చంటి పిల్లాడిని కాపాడు కుందాం అని ప్రతి ఒక్కరూ వాళ్లకు తోచినంత సహాయం చేయండని కోరారు.

సమన్వయంతో పనిచేయాలి

ప్రజాశక్తి - కాజులూరు

సచివాలయ ఉద్యోగులు సమన్వయంతో పని చేస్తూ ప్రభుత్వ పథకాలను పూర్తిస్థాయిలో అమలుపరచేలా చేయాలని ఎంపిడిఒ కెవివి సత్యనారాయణ కోరారు. ఎంపిడిఒ సమావేశంలో ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సంక్షేమ సహాయకులు మహిళ పోలీసులు వైద్య సిబ్బందితో సమావేశం నిర్వహించారు. నాడు నేడు పనులు జరిగే కార్యక్రమాల్లో అందరూ సమన్వయంతో పని చేయాలని, పాఠశాలల్లో విద్యార్థుల సమస్యలపై ఫిర్యాదు పెట్టె ఏర్పాటు చేయాలని దీనిని ప్రతి 15 రోజులకు ఒకసారి మహిళా పోలీసులు తనిఖీ చేసి విద్యార్థుల ఆరోగ్య సమస్యలను తెలుసు కుని తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ పనులను తనతోపాటు ఏపి ఎం.అనిల్ కుమార్ పర్యవేక్షిస్తారన్నారు. సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాలు, గృహ నిర్మాణాలు వెంటనే పనులు పూర్తి చేసేలా ఇంజనీరింగ్ అసిస్టెంట్లు సిబ్బంది కృషి చేయాలని ఆమె కోరారు. సచివాలయ సంక్షేమ సహాయకులు ప్రభుత్వం అందించే ప్రతి పథకాన్ని పేదలకు అందించాలన్నారు. కార్యక్రమంలో గృహనిర్మాణ శాఖ ఎఇ శ్రీనివాసరావు, నాడు నేడు జెఇ శ్రీనివాస్, హెచ్ఎం సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రాథమిక దశలో గుర్తిస్తే బోదవ్యాధి నివారణ

ప్రజాశక్తి - పెద్దాపురం

బోద వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తించి క్రమం తప్పకుండా మందులు వాడితే పూర్తిగా నివారించవచ్చని పెద్దాపురం జాతీయ బోదవ్యాధి నివారణ కేంద్రం హెల్త్ ఇన్స్పెక్టర్ కె.వీరబాబు అన్నారు. గురువారం ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ బోదవ్యాధి నిర్ధారించబడిన వ్యాధిగ్రస్తులకు ప్రతి గురువారం ఈ కేంద్రం ద్వారా రక్త పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేస్తున్నామన్నారు. పెద్దాపురం మండల పరిధిలోని పెద్దాపురం పట్టణ పరిధిలో 346 మంది బోద వ్యాధిగ్రస్తులు ఉంటే మండల పరిధిలోని కట్టమూరులో 200 పైగా బోద వ్యాధిగ్రస్తులను గుర్తించామ న్నారు. వీరందరికీ క్రమం తప్పకుండా మందులు అందజేస్తున్నా మన్నారు. దోమలు పెరగకుండా చర్యలు చేపడితే ఈ వ్యాధిని పూర్తిగా నివారించవచ్చన్నారు. ప్రతి నెల ఒక మాస్ ఏరియాని ఎంపిక చేసుకుని ఆ ప్రాంతంలో 340 రక్త నమూనాలు సేకరించి పరీక్షలు జరుపుతు న్నామన్నారు. ఫైలేరియా అనుమానం ఉంటే బోద నివారణ కేంద్రానికి వచ్చి పరీక్షలు జరుపు తామన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన

ప్రజాశక్తి - ఏలేశ్వరం

స్థానిక నగర పంచాయతీలో 7వ వార్డులో టిడిపి కాకినాడ అధికార ప్రతినిధి పైలా శంకుస్థాపన చేశారు. 14వ ఆర్థిక సంఘం నిధులు రూ.34 లక్షల పార్కు, 6 లక్షలతో డ్రైనేజ్, 2 లక్షలతో రోడ్డు పనులకు ఆయన గురువారం శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఆకుల బాబురావు, సురేష్, గద్ద రామకృష్ణ, పైలా అయ్యప్ప, కల్లపల్లి శ్రీను, పైలా ప్రసాద్ ఉన్నారు.

ఆధార్ అనుసంధానం వేగవంతం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

ఓటర్‌కార్డుతో అధార్ అనుసంధాన ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని కాకినాడ నగరపాలకసంస్థ కమిషనర్, కాకినాడ నియోజకవర్గ ఈఆర్వో కె.రమేష్ కోరారు. స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలో గురువారం నగరంలోని ఏఈ ఆర్వోలతో ఈ అంశంపై సమీక్షించారు. కాకినాడ నగరంలోని 233 పోలింగ్‌స్టేషన్ల పరిధిలో బూత్‌లెవెల్ అధికారుల ఓటర్ లిస్టు ప్రకారం అనుసంధాన ప్రక్రియ జరుగుతుందో లేదో పర్యవేక్షించాలని సూచించారు. జనవరి నెలాఖరు నాటికి ఈ ప్రక్రియ పూర్తయ్యేలా చూడాలన్నారు. ఇప్పటి వరకు కాకినాడ పరిధిలో సుమారు 61శాతం అనుసంధానం పూర్తయిందన్నారు వచ్చే ఏడాది జనవరి ఒకటవ తేదీ నాటికి 18 సంవత్సరాలు నిండే యువతను కూడా ఓటర్లుగా నమోదు చేసేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈ ఆర్ఒలు వైహెచ్ఎస్ సతీష్, హరిదాస్, కోన శ్రీనివాస్, నాగశాస్త్రులు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

కౌలు రైతు సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - ఏలేశ్వరం

రాష్ట్రంలో కవులు రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని సీబీఐ మాజీ జెడి లక్ష్మీనారాయణ అన్నారు. ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామంలో ఆయన కౌలుకు సాగు చేస్తున్న వ్యవసాయ క్షేత్రం లో గురువారం వరి కోత పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌలు రైతులకు రైతు భరోసా ఇవ్వాలన్నారు. కౌలు రైతుల సమస్యను అనుభవ పూర్వకంగా తెలుసుకొని వాటిని పరిష్కరించడమే లక్ష్యంగా తాను కౌలు సాగు చేపట్టి నట్లు తెలిపారు. ఆయన వెంట ధర్మవరం సొసైటీ చైర్మన్ చెక్కపల్లి సత్తిబాబు, రామకుర్తి వెంకటరాజా ఉన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

ప్రజాశక్తి-కరప

కరప మండలంలో గొర్రిపూడి ,వేళంగి గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు కాకినాడ రూరల్ ఎంఎల్ఎ కురసాల కన్నబాబు శంకుస్థాపన చేశారు. గొర్రిపూడి గ్రామం మెరక పుంత, వంతెన వద్ద, సత్రం కాలువ వద్ద జల జీవన్ మిషన్ నిధులతో మంజూరు అయిన వాటర్ ట్యాంక్ నిర్మాణం, ఇంటింటికీ కుళాయి కనెక్షన్లలకు, మేడిశెట్టి వారి పేటలో రూ.5 లక్షలతోసి రోడ్డు, పల్లిపాలెం పుంతలో రూ.15 లక్షలతో సి.సిడ్రెన్లు ఎస్సీ పేటలో రూ.15 లక్షలతో సిమ్మెంటు రోడ్లు, డ్రెన్ల నిర్మాణాలకు ఆయన శంకుస్థాపన చేశారు. వేళంగిలోజల జీవన్ మిషన్ నిధులతో మంజూరు అయిన వాటర్ ట్యాంక్ నిర్మాణం మను ఇంటింటికీ కుళాయి కనెక్షన్లలకుపనులకు శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీఎల్ సుబ్బారావు ఎంపీపీ పెంకె శ్రీలక్ష్మీ సత్తిబాబు, గ్రామ సర్పంచ్ సవిలే నీలిమ రాజేష్, సిహెచ్ సుబ్బారావు, సిహెచ్ అప్పలరాజు సాన శ్రీను గారగ జిమ్మీ కె.బీమశంకర్, నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

పలువురికి జ్యోతుల పరామర్శ

ప్రజాశక్తి - గండేపల్లి

గండేపల్లి మండలం మురారి గ్రామానికి చెందిన మాజీ గండేపల్లి మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు కందిరెల్ల బుచ్చయ్య ఇటీవలే మతి చెందడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు అనంతరం జడ్.రాగంపేట గ్రామానికి చెందిన బొడ్డు సత్యనారాయణ ఇటీవల కిడ్నీ సమస్యతో మృతిచెందారు. వారి కుటుంబాన్ని పరామర్శించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పోతుల మోహనరావు, కందుల చిట్టిబాబు, మురారి గ్రామ టిడిపి అధ్యక్షులు సుంకవిల్లి రాజు, గోరిజాల వెంకన్న దొర, కె. నాయకంపల్లి మాజీ సర్పంచ్ కొండలరావు, ఉండవల్లి బుల్లి రాజు, ఉండవల్లి శ్రీను, జాస్తి చిన్నబాబు, క్లస్టర్ ఇంచార్జ్ బొల్లం రెడ్డి రామకష్ణ, ఉండవల్లి ప్రసాద్, ఆత్కూరి రామచంద్రరావు పాల్గొన్నారు.

పనితీరు మారకుంటే చర్యలు తప్పవు

-శానిటరీ ఇన్‌స్పెక్టర్లకు కమిషనర్ హెచ్చరిక

ప్రజాశక్తి- కాకినాడ

పారిశుధ్య నిర్వహణలో అలసత్వాన్ని ఏమాత్రం ఉపేక్షించేది లేదని కాకినాడ నగరపాలక సంస్థ కమిషనర్ కే.రమేష్ స్పష్టం చేశారు. ఎంహెచ్ఓ డాక్టర్ పథ్వీ చరణ్ తో కలిసి గురువారం నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద శానిటరీ ఇన్‌స్పెక్టర్లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లా డుతూ అనేక ప్రాంతాల నుంచి శానిటరీ ఇన్‌స్పెక్టర్ల పర్యవేక్షణా లోపంపై ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. కొన్నిచోట్ల సచివాలయ కార్య దర్శులపై బాధ్యతలు వదిలిపెట్టి కొంత మంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు తన దష్టికి వచ్చింద న్నారు. భవిష్యత్తులో ఇటువంటి ఫిర్యాదులు, ఆరోపణలకు ఆస్కారం లేకుండా పనితీరు మెరుగుపరు చుకోవాలని కమిషనర్ ఆదేశించారు. ఇకపై పారిశుధ్యంపై తాను ప్రత్యేక పర్యవేక్షణ చేస్తానని, ఎలాంటి లోపం కనిపించినా కఠిన చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో శానిటరీ సూపర్వైజర్లు జిలాని, రాంబాబు, ఇన్‌స్పెక్టర్లు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య పనుల పరిశీలన

కాకినాడ రామకృష్ణారావుపేట ప్రాంతంలో కమిషనర్ రమేష్ పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. ఆ ప్రాంతంలో ఒక టీ దుకాణం యజమాని డస్ట్ బిన్ ఏర్పాటు చేసుకోకుండా టీ గ్లాసులను రోడ్డు పక్కనే వేయడానికి గుర్తిం చారు. మరోసారి ఇలాగే కొనసాగితే కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు. స్థానికంగా రోడ్డు పక్కన చెత్త వేయడాన్ని గుర్తించి అక్కడి శానిటరీ ఇన్‌స్పెక్టర్, సచివాలయ ఉద్యోగులకు సూచనలు ఇచ్చారు. గురు వారం కాకినాడ నగరపాలక సంస్థ ఆదనపు కమిషనర్ సిహెచ్ నాగ నరసింహారావు మూడో సర్కిల్ పరిధిలోని కొత్త కాకినాడలో పారిశుధ్య పనులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. తడి-పొడి చెత్తను ప్రజలు వేరువేరుగా ఇస్తున్నారో లేదో పరిశీలించారు. ఇంటింటికి చెత్త సేకరణ జరుగుతున్న తీరును కూడా ఏ డి సి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కొన్ని ప్రాంతాలలో చెత్తను రోడ్ల పక్కన వేయడాన్ని గుర్తించారు. రాత్రి సమయాలలో గుర్తుతెలియని వ్యక్తులు ఆ చెత్తను వేస్తున్నట్లు పారిశుధ్య సిబ్బంది చెప్పారు. అటువంటి వారిని గుర్తించి గట్టిగా హెచ్చరించాలని, వినకపోతే జరిమానా విధించడంతోపాటు చర్యలు కూడా తీసుకోవాలని ఆయన అక్కడి శానిటరీ ఇన్స్పెక్టర్ రవివర్మ ను ఆదేశించారు. ఆయన వెంట శానిటరీ ఇన్స్పెక్టర్ రవివర్మ, సచివాలయ సిబ్బంది ఉన్నారు.



సాయిరామకృష్ణను సత్కరిస్తున్న ఎంఇఒ శివరామకృష్ణయ్య, ఉపాధ్యాయులు

సాయి రామకృష్ణకు ఆచార్య అరుణాచల స్మారక పురస్కారం

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

ప్రతిష్టాత్మక మైన ఆచార్య పివి అరుణాచలం స్మారక పురస్కారం 2022 అవార్డు గ్రహీత స్థానిక బచ్చు ఫౌండేషన్ మునిసిపల్ హైస్కూల్ హెచ్ఎం తోటకూర సాయి రామకృష్ణకు ఇవ్వడంతో ఆయన గణిత ప్రతిభ కు మరింత ప్రోత్సాహం ఇచ్చినట్లు అయిందని సామర్లకోట మండల విద్యా శాఖ అధికారి వై.శివరామకష్ణ అన్నారు. ఈ సందర్భంగా సాయిరామకృష్ణను పాఠశాల పేరెంట్స్ కమిటీ, స్కూల్ టీచర్ల ఆధ్వర్యంలో సామర్లకోట ఎంఇఒ వై శివరామకృష్ణయ్య ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ చంద లాడ శ్రీని వాసరావు, సప్ప ఆదినారాయణ, వ్యాయామ ఉపాధ్యాయులు తాళ్లూరి వైకుంఠం, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు

27న బాలమందిరం వార్షికోత్సవం

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సామర్లకోట మండలం మాధవపట్నం జమునానగర్ కాలనీలో అంగర లక్ష్మీకాంతం ఎడ్యుకేషనల్ ట్రస్టు ఆరేళ్ళు పూర్తిచేసుకుని సప్తమ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఈ నెల 27వతేదీ ఆదివారం బాలమందిరం సప్తమ వార్షికోత్సవం నిర్వహించనున్నట్లు ట్రస్టు కన్వీనర్ అంగర గోపాలకృష్ణ (కృష్ణశ్రీ) చెప్పారు. గురువారం సాయంత్రం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ సందర్భంగా నిర్వహించే సభకు గ్రామ సర్పంచ్ మేడిశెట్టి సుగుణమ్మ అధ్యక్షత వహిస్తారని, ఆర్‌జేడి విద్యాశాఖ డి మధుసూదనరావు, కాకినాడ జిల్లా డిఇఒ దాట్ల సుభద్ర, కాకినాడ డివైఇవో ఆర్ జే డెనియల్ రాజు, సామర్లకోట ఎంఇఒ వై శివరామకృష్ణయ్య, యుటీఎఫ్ రాష్ట్ర నాయకులు జి ప్రభాకర వర్మ, నాయకులు తోలెం లోవరాజు, సానా నాగేశ్వరరావులు పాల్గొంటున్నట్లు చెప్పారు.

నూరు శాతం ఆన్‌లైన్ చేయాలి

ప్రజాశక్తి - పెద్దాపురం

జగనన్న విద్యా కానుక లబ్ధిదారులందరికీ నూరు శాతం ఆన్లైన్ ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా సమగ్ర శిక్ష సీఎంఓ అండ్ ఐ ఈ కోఆర్డి నేటర్ చామంతి నాగేశ్వరరావు సూచించారు. గురువారం ఆయన పెద్దాపురం ఎంఇఒ కార్యా లయాన్ని సందర్శించి జగనన్న విద్యా కానుక లబ్ధిదారుల రికార్డులన్నీ పరిశీలించి, సిఆర్‌పిల పని విధానాలపై సమీక్షించారు. కార్యక్రమంలో ఎంఇఒ సిహెచ్ సత్య నారాయణ, కార్యాలయ సిబ్బంది, సిఆర్పిలు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ స్మార్ట్ సిటీ రోడ్ల విస్తరణలో భాగంగా పోల్స్ షిఫ్టింగ్ పనుల నిర్వహిస్తున్న కారణంగా అన్నమ్మఘాటి విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో, వాటర్ వర్క్స్ ఫీడర్ల పరిధిలో ఈ నెల 25వ తేదీ ఉదయం 8.30 గంట నుంచి నుండి 12.30 గంటల వరకు 33/11కెవి విద్యుత్ సరఫరా నిలుపు దల చేస్తున్నట్టు విద్యుత్ శాఖ కాకినాడ డివిజన్ ఎఇ జి.ప్రసాద్ తెలి పారు. అన్నమ్మఘాటి విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో గల ఘాటీ సెంటర్, ముగ్గుపేట, రెల్లిపేట, గాయత్రి నగర్, గణేష్ నగర్, భానువారి వీధి, బొంతువారి వీధి, మహాలక్ష్మి పేట, సత్యవేద కాలనీ, మేకనారాయణమ్మ తోట, బాపూజీ నగర్ ఏరియాలలో విద్యుత్ సరఫరా నిలివేస్తున్నట్టు ఎఇ తెలిపారు. **యు.కొత్తపల్లిల** మండలంలో పలు గ్రామాలకు శుక్రవారం విద్యుత్ అంతరాయం ఏర్పడుతుందని ఎఇ జీ ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ లైన్‌లో కొత్తగా ఏర్పాటు చేయడం కారణంగా మూలపేట, పొన్నాడ, రామన్నపాలెం, అమరవల్లి, శీలవారిపాకలు, నాగు లపల్లి, ఎండపల్లి, కొండవరం, సొంటివారిపాకలు, కోనపాప పేటలలోఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంటన్న వరకు సరఫరా నిలుపుదల చేస్తున్నట్టు తెలిపారు.

అమలాపురంలో...

అమలాపురం బాలయోగి ఘాట్ సబ్‌స్టేషన్‌లో విద్యుత్ లైన్ల మార్పు నేపథ్యంలో శుక్రవారం ఉదయం 9 గంటలు నుంచి సాయంత్రం 5 గంటల వరకూ విద్యుత్ సరఫరాను నిలిపేస్తామని విద్యుత్ శాఖ డిఇ రవికుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

నేరాలు ఘోరాలు

యువకుడు ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

తాను చేసిన యాక్సిడెంట్ కారణంగా ప్రమాదానికి గురైన వ్యక్తులు డబ్బులు డిమాండ్ చేయడంతో ఈ విషయాన్ని తల్లిదండ్రులకు చెప్పుకోలేక భయపడి ఒక యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. మండలంలోని చివటం గ్రామానికి చెందిన వెలగన సంతోష్ శనివారం రాత్రి తణుకు-ఉండ్రాజవరం సరిహద్దుల్లో తణుకు రోడ్డుపై పురుగులు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ప్రస్తుతం తణుకు జిల్లా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న సంతోష్ పరిస్థితి విషమంగా ఉన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. కాల్దారి గ్రామానికి చెందిన చీపుళ్ల గోపీమోహనకృష్ణ అనే వ్యక్తి సంతోష్ చేసిన ప్రమాదంలో గాయపడ్డాడు. ప్రమాదానికి గురైన సమయంలో సంతోష్ వద్ద నుంచి రూ.500 తీసుకున్నాడు. అనంతరం మరో రూ.మూడు వేలు తీసుకున్నాడు. 19 తేదీ రాత్రి సంతోష్‌కు ఫోన్ చేసి మరో రూ.40 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. అడిగిన డబ్బులు ఇవ్వకపోతే పోలీసు కేసు అవుతుందని భయపడిన యువకుడు ఆ విషయంత తల్లిదండ్రులకు చెప్పుకోలేక యువకుడు ఆత్మహత్యా యత్నానికి పాల్పడినట్లు తెలిపారు. ఈ ఘటనపై సంతోష్ తండ్రి మహేశ్వర రావు తణుకు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

గోకవరం హైస్కూల్లో వైజ్ఞానిక ప్రదర్శన

ప్రజాశక్తి-గోకవరం

మండల కేంద్రమైన గోకవరం జెడ్పి పాఠశాలలో హెచ్ఎం ఎం.చిమ్మరాజు దొర అధ్యక్షతన గురువారం వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాఠశాల పిఎంసి చైర్మన్ కణితి శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిమ్మరాజు దొర మాట్లాడుతూ ఈ నెల నవంబర్ 22వ తేదీ నుండి 24వ తేదీ వరకు పాఠశాల స్థాయిలో ఈ వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహిస్తున్నట్టు తెలిపారు. సైన్స్, గణితంలో అనేక అంశాల్లో సుమారు 100 ప్రాజెక్టును మోడల్స్ వివిధ తరగతి విద్యార్థుల నుండి తయారు చేసి ప్రదర్శించినట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పిఎంసి కమిటీ సభ్యులు మద్దాల లక్ష్మణరావు దాసరి లక్ష్మి ప్రగాఢ నాగమణి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఎంపిపికి బాలోత్సవ కమిటీ ఆహ్వానం

ప్రజాశక్తి -దేవరపల్లి

ఎంపిపి కుప్పాల వెంకట కనక దుర్గారావును దేవరపల్లి బాలోత్సవ కమిటీ సభ్యులు గురువారం కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. బాలోత్సవం జయప్రదానికి సహకరించవలసిందిగా కోరారు. బాలోత్సవం విజయవంతం కావడానికి తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని ఎంపిపి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమిటీ ప్రధాన కార్యదర్శి బండి సూర్య ప్రకాశ రావు, ఉపాధ్యక్షులు ఉండవల్లి కృష్ణారావు, పప్పు వెంకట రామారావు, పచ్చ రామగోపాల్, కాట్రు భీమరాజు, వెలగా శ్రీనివాసరావు, నలమాటి రామారావు పాల్గొన్నారు.

నిధుల కోసం హెచ్‌పి గ్యాస్ కంపెనీకి వినతి

ప్రజాశక్తి-గోకవరం

గోకవరం మండలాభివృద్ధి కార్యక్రమాలపై మిత్ర ఫౌండేషన్ ద్వారా హెచ్‌పి గ్యాస్ నిధులు కేటాయించాలని గోకవరం ఎంపిపి సుంకర శ్రీవల్లి వీరబాబు, హెచ్‌పి గ్యాస్ కంపెనీ మేనేజర్‌కు సహకరించాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ మిత్ర ఫౌండేషన్ ద్వారా గోకవరం మండలంలో ప్రతి గ్రామానికీ బోర్‌వెల్స్, డ్రైనేజీ సిస్టం, మంచినీటి సదుపాయంతో పాటు మహిళా యువతకు టైలరింగ్ సెంటర్స్ యువకుల కోసం కంప్యూటర్ శిక్షణతో పాటు ఉన్నత ఉద్యోగాలపై అవగాహన కల్పించాలని లిఖితపూర్వక వినతిపత్రం అందజేశామని తెలిపారు.

అభివృద్ధే ధ్యేయంగా ప్రభుత్వ పాలన

ప్రజాశక్తి-తాళ్లపూడి

అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతితో పాటు ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా జగనన్న ప్రభుత్వం పాలన సాగిస్తోందని హోమ్ శాఖ మంత్రి తానేటి వనిత అన్నారు. మండలంలోని వేగేశ్వరపురంలో గురువారం నిర్వహించిన గడపగడపకూ వైసిపి ప్రభుత్వం కార్యక్రమానికి హాజరైన మంత్రి వనిత సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన మంత్రి వనితకు గ్రామ సర్పంచ్ కొమ్మిరెడ్డి పరశురామారావు, ఎంపిటిసి రాయపాటి లక్ష్మణరావు పూలబొకేతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్‌పర్సన్ పోసిన శ్రీలేఖ స్థానిక నాయకులు పాల్గొన్నారు.

లంక రోడ్ల పనులు పూర్తి

ప్రజాశక్తి - ఆలమూరు

మండలంలోని బడుగువానిలంకకు చెందిన పొలాలకు వెళ్లే పుంత రోడ్లను ఆరు కిలోమీటర్ల మేర గ్రావెల్ రహదారులుగా అభివృద్ధి చేశామని సర్పంచ్ దూలం వెంకటలక్ష్మి, ఆమె భర్త వైసిపి సీనియర్ నేత దూలం సత్తిబాబు తెలిపారు. ఈ ఏడాది వరదలకు రోడ్లన్నీ కోతకు గురయ్యాయి. నడవడానికి కూడా అవకాశం లేని విధంగా మారాయి. పంట ఉత్పత్తులను ఇదే దారిగుండా తరలిస్తూ పలువురు ప్రమాదాలకు గురయ్యారు. ఈ విషయాన్ని రైతులు సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లారు. సర్పంచ్ తన భర్తతో కలిసి ఎంఎల్ఎ చిర్లను కలిశారు. ఆయన ఆదేశాల మేరకు పుంత రోడ్లను అభివృద్ధి చేశామని సర్పంచ్ దంపతులు తెలిపారు. కార్యదర్శి యు.సుప్రియ, నాయకులు పి.తాతాజీ, కె.గంగరాజు, కె.నాగిరెడ్డి, వి.శ్రీధర్, కె.కుమార్ పర్యవేక్షణలో వీటిని పూర్తి చేశామని తెలిపారు.

పశువైద్యశాల ప్రారంభం

ప్రజాశక్తి - ఆత్రేయపురం

ఆత్రేయపురంలో నిర్మించిన పశువైద్యశాలను ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పాడి పరిశ్రమ అభివద్ధికి ఎంతగానో కృషి చేస్తుందన్నారు. పశువుల వైద్యం కోసం సంచార వాహనాలు ఏర్పాటు చేసిందన్నారు ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి సభ్యులు బోనం సాయిబాబా, ఎంపిపి కె.అన్నపూర్ణ, ఎంపిడిఒ నాతి బుజ్జి, తహశీల్దార్ అనిల్‌కుమార్, పంచాయతీ విస్తరణ అధికారి శ్రీనివాస్, పశు వైద్యాధికారి సుబ్బారావు నాయకులు ముదునూరి రామరాజు, కనుమూరి శ్రీనివాసరాజు, కప్పల శ్రీధర్, పోచిరాజు బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

వెంకన్నకు రూ.67.93 లక్షల ఆదాయం

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వాడపల్లి వెంకటేశ్వరస్వామి దేవస్థానానికి హుండీల ద్వారా రూ .67,93,142 నగదు, 30 గ్రాముల బంగారం, 887 గ్రాముల వెండి సమకూరింది. గురువారం ఆలయ ముఖమండపంలో పలివెల ఉమా కొప్పేశ్వర స్వామివారి దేవస్థానం ఇఒ ప్రసాద్‌రాజు పర్యవేక్షణలో 29 రోజులు కాలానికి సంబంధించిన హుండీల ఆదాయాన్ని లెక్కించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ రుద్రరాజు రమేష్‌రాజు, ఇఒ సత్యనారాయణ రాజు, సర్పంచ్ బాబూరావు, సత్యనారాయణ, ఎం.వెంకటేశ్వరరావు, ఎం.భాను తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులు ఎంపికకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి -రౌతులపూడి

ఏపీ సీఎం కప్ కబడ్డీ, వాలీబాల్, క్రికెట్ పోటీలకు ప్రత్తిపాడు ఎంఎల్ఎ పర్వత పూర్ణచంద్ర ప్రసాద్ సహ కారంతో ఈ నెల 26 న శంఖవరం జడ్‌పి ఉన్నత పాఠశాలలోపోటీలు నిర్వహిస్తున్నట్టు ఎంపిడిఒ ఎం.గోవిందు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మండలంలో 18 ఏళ్ళు నిండిన యువతీయువకులు తమ ఆధార్ కార్డు జిరాక్స్ పత్రాలను. పాసుపోర్టు సైజ్ ఫోటోను ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులకు అందజేయాన్నారు.

రావులపాలెం ఎస్‌ఐగా వెంకటరమణ

ప్రజాశక్తి-రావులపాలెం

రావులపాలెం ఎస్‌ఐగా పెద్దాపురం పట్టణానికి చెందిన మడికి వెంకటరమణ నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన గురువారం బాధ్యతలు చేపట్టారు. రావులపాలెం పోలీస్ స్టేషన్లో దాదాపు నాలుగు నెలలుగా ఎస్ఐ పోస్టు ఖాళీగా ఉంది. దీంతో సురేంద్ర ఇన్‌ఛార్జిగా వ్యవహరించారు. ఈ నేపథ్యంలో పశ్చిమ గోదావరి జిల్లాలో ఎస్‌ఐగా పనిచేస్తున్న మడికి వెంకట రమణను రావులపాలెం ఎస్‌ఐగా నియమితులయ్యారు. ఆయనను పలువురు అభినందించారు.

బాధితులకు సాయం

ప్రజాశక్తి - కొత్తపేట

స్థానిక బాలయోగి పేటలో జరిగిన అగ్నిప్రమాదంలో ఇళ్లు దగ్ధమై సర్వం కోల్పోయిన పాలంగి వెంకన్న కుటుంబానికి టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బండారు సత్యానందరావు ఆర్థిక సాయం, నిత్యావసరాలు అందించారు. ఆయన వెంట కె.శ్రీనివాస్, బి.జయలక్ష్మి, వి.మారుతి, పి.ఆశీర్వాదం, పి.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

యువతులను వీడియో తీసిన వ్యక్తిపై కేసు

ఆత్రేయపురం : ఇద్దరు యువతులు గదిలో దుస్తులు మార్చుకున్న సమయంలో వీడియోలు తీసిన వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈనెల 13న వన సమారాధన కోసం కొంత మంది యువతులు లొల్ల లాకుల వద్దకు వచ్చారు. ఇరిగేషన్ కార్యాలయంలో దుస్తులు మార్చుకొంటున్న సమయంలో ఇరిగేషన్ శాఖలో అవుట్ సోర్సింగ్ లస్కర్‌గా పనిచేస్తున్న విప్పర్తి గంగాధర్ సెల్‌ఫోన్‌తో వీడియో తీశాడు. బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

దాడిపై పోలీసులకు ఫిర్యాదు

ప్రజాశక్తి - రామచంద్రపురం

మూడు నెలలుగా విద్యుత్ బకాయి చెల్లించడం లేదని కోళ్ల గ్రామంలోని రెస్టారెంట్ యజమాని వద్దకు వెళ్లిన విద్యుత్ సిబ్బందిపై దాడి చేయడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. రెస్టారెంట్ కనకాల వెంకటేశ్వరరావు మూడు నెలలుగా విద్యుత్ బిల్లు చెల్లించలేదు.

అమరులను ఆదర్శంగా తీసుకోవాలి

ప్రజాశక్తి - అంబాజీపేట

మాలల అభ్యున్నతికి అండగా నిలబడిన అలుపెరగని పోరాటం చేసి అమరులైన ఎస్‌సి ప్రజా ప్రతినిధులను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని తొండవరానికి చెందిన ఎస్‌సి నాయకులు వెన్నపు రాంబాబు పేర్కొన్నారు. ఈనెల 26న రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా అమలాపురం ఎర్రవంతెన సమీపంలో నిర్వహించే మాలల ఆత్మీయ సమ్మేళనానికి ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు.

26న మాలల ఆత్మీయ కలయిక

ప్రజాశక్తి - అమలాపురం రూరల్

ఈ నెల 26న భారత రాజ్యాంగ దినోత్సవ పర్వదినాన ఏర్పాటు చేసిన మాలల ఆత్మీయ కలయిక కార్యక్రమానికి వేలాదిగా తరలి రావాలని మండల కో ఆప్షన్ సభ్యుడు మొసలి స్పర్జన్ రాజు పిలుపునిచ్చారు. గురువారం ఆయన సమనస, రంగాపురం గ్రామాల్లోని యువజన సంఘాలను కలిశారు. వన సమారాధనలో పాల్గొనాలని ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు ఉడుము రామకృష్ణ, రేవు శ్రీను, అంబేద్కర్ జిల్లా సాధన సమితి నాయకులు ములపర్తి సత్యనారాయణ, జల్లి శ్రీను, ముత్తాబతుల రమణ, కొక్కోటి వినోద్, సిద్ధార్థ యూత్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.